31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 22 నవంబర్ 2025 | పేజీలు : 8

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

◆జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 21 :** కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అన్నారు. శుక్రవారం ధర్మపురి మండలం రాజారాం, దమ్మన్నపేట్, దుబ్బల గూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. రైతుల వివరాలు ముందుగానే తీసుకువాలని సెంటర్ ఇంచార్జి లకు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. 17 తేమ శాతం వచ్చాకే ధాన్యం కొనుగోలు చేయాలని,రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల ఇక్కట్లు తొలగించాలి

◆రహదారి,బ్రిడ్జిని అధికారులతో పరిశీలనలో

◆కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (21) :** ప్రయాణికుల ఇక్కట్లు తొలగించాలని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి రహదారి ,ఫకీర్ కొండాపూర్ -యామపుర్ బ్రిడ్జిని ఆర్అండ్ బి అధికారులతో కలిసి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు.రోడ్డు దుస్థితి కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను అదికారులతో కలిసి పరిశీలించారు. ప్రతిరోజూ ఈ రోడ్డును ఉపయోగించే ప్రయాణికులు,విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని,రోడ్డు మరమ్మతులు,రీ-కార్పెటింగ్ పనులను తక్షణమే ప్రారంభించేలా, అవసరమైన సాంకేతిక నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ఇంజినీర్లకు ఆదేశించారు.అవసరమైతే ప్రత్యేక నిధులు సమకూర్చుకునేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలకు మరింత సురక్షితమైన, నాణ్యమైన రహదారులు అందించడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్ర మంలో ఆర్ అండ్ బి ఈ.ఈ శ్రీనివాస్ ,డిఈ సత్యనారాయణ ,ఏ.ఈ లక్ష్మీకాంత్ ,ఫైజాన్ నాయకులు ఎలాల దశరథ్ రెడ్డి,కంతం రమేష్,నోముల లక్ష్మరెడ్డి,ఉటురి ప్రధిప్ ,బద్దం గోఫి,నేమురి సత్యనారాయణ,ఎలేటి చిన్నరెడ్డి,గుంటి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈటల ఇలాఖాలో "బండి" మాటల వెనుక అంతర్యం అదేనా?

◆ఈటల, బండి వర్గాల మధ్య అంతర్యుద్ధం?

◆వ్యూహాత్మకంగానే "బండి" మాటలు?



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ పట్టణంలో బుధవారం జరిగిన బిజెపి జిల్లా స్థాయి బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశంలో కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు, మాట్లాడిన మాటలు వ్యూహాత్మమేనా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఈ సభలో బండి సంజయ్.. ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, నడ్డాల నాయకత్వాన్ని బలపరిచారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంపై, బి ఆర్ ఎస్ పై చెలరేగిపోయారు. రెండు పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. అంతవరకు బాగానే ఉంది. కానీ.. హిందుత్వంపై నక్సలిజంపై కాస్త కటవుగానే బండి మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఈటల బిజెపి నేతగా ఉండగా.. ఇక్కడే సమావేశం నిర్వహించడం.. అందులో ఈటల లేకపోవడం.. ఆ వేదిక మీద నుండి బండి ఆవేశపూరిత ప్రసంగం చేయడం వెనుక ఆంతర్యం ఏమిటనే చర్చ సాగుతోంది. బండి వల్లే తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి రాలేదన్నది ఈటల భావనగా అందరూ చెప్తుంటారు. ఈటలకు బండికి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. రెండు వర్గాల మధ్య సఖ్యత లేదు. హుజురాబాద్ నియోజకవర్గం ఆధిపత్య పోరు నడుస్తోంది. ముఖ్యంగా బండి హిందుత్వంపై నక్సలిజంపై వ్యాఖ్యలు చేయడం ఆసక్తిని రేపింది. బండి హిందుత్వవాదిగా పేరుపడ్డారు. అలాగే ఈ మధ్యకాలంలో నక్సలిజానికి వ్యతిరేకంగా తీవ్రంగా మాట్లాడుతున్నారు. ఇక ఈటల విషయానికి వస్తే ఈటల సెక్యులర్ వాది. ఆయన వామపక్ష భావజాల నుండి వచ్చారు. అలాగే నక్సల్ సానుభూతిపరుడు అనే పేరు కూడా ఉంది. ఈ రెండు అంశాల్లో తనదే పైచేయి అని అనిపించుకోవాలని బండి భావించినట్టుగా భావిస్తున్నారు. బిజెపి కూడా హిందుత్వ సిద్ధాంతాలతో పాటు నక్సల్ వ్యతిరేక పార్టీగా ముద్ర ఉండడం కూడా గమనించాల్సిన అంశం. ఇక ప్రస్తుతం బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా రామచంద్ర రావు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే కొత్త అధ్యక్షున్ని నియమించే అవకాశం ఉంటుంది. అయితే బండి, ఈటల ఇద్దరు అధ్యక్ష పదవికి పోటీలో ఉండే అవకాశం ఉంది. ఇద్దరు బీసీ వర్గానికి చెందిన నాయకులే. ఒకరు మున్నూరు కాపు సామాజిక వర్గం కాగా మరొకరు ముదిరాజ్ సామాజిక వర్గం. సాధారణంగా ఏ పార్టీలోనైనా పార్టీ అధ్యక్షులు సీఎం రేసులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని చెప్పుకుంటున్న బిజెపి పార్టీ నుండి సీఎం అభ్యర్థులుగా తామే ప్రాజెక్ట్ కావాలన్నది ఇద్దరి భావనగా కనిపిస్తోంది.ఇద్దరు దీనికి అర్హులే అన్న

2లో

## ఒకే గదిలో 5 తరగతులు నిర్వహించడం బాధాకరం

◆పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తా

◆పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ



**చురకలు విలేకరి, వెల్గటూర్, నవంబర్ 21 :** ఒకే గదిలో5 తరగతులు నిర్వహించడం బాధాకరమని, పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం వెల్గటూర్ మండలంలోని పాశిగామా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను ఆయన నేరు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ కు ఒకే తరగతి ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఎంపికి తెలిపారు. అనంతరం ఎంపి వంశీకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వాల వైఫల్యంతో ఈ



2లో

పోషణ, ఆరోగ్యంపై

## "శుక్రవారం సభ"లో అవగాహన

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 21 :** శుక్రవారం సభలో పాల్గొని మహిళలు తమ ఆరోగ్యం పిల్లల పోషణ పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ అంగన్వాడి కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకోగలుగుతోందని అన్నారు.సృజనాత్మకతతో అంగన్వాడీ టీచర్లు విభిన్నమైన ఆట వస్తువులను తయారు చేసి చిన్నారులకు మంచి అలవాట్లు, క్రమశిక్షణ నేర్పుతారని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న విభిన్న కార్యక్రమాలతో మంచి ఫలితాలు వస్తున్నాయని,తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి

2లో

## హుజురాబాద్ తహసీల్దార్‌గా జె నరేందర్

**-హుజురాబాద్ తహసీల్దార్ గన్నేరువరంకు**

**-గన్నేరువరం తహసీల్దార్ హుజురాబాద్‌కు**

**-డిప్యుటేషన్ ఉత్తర్వులు అందుకున్న అధికారులు**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్,నవంబర్ 21 :** హుజురాబాద్ తహసీల్దార్‌గా జె నరేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు తెలిసింది. హుజురాబాద్ తహసీల్దార్‌గా ఏడాదిన్నర పాటు పనిచేసిన కోడెం కనుకయ్య గన్నేరువరానికి, గన్నేరువారంలో పనిచేస్తున్న తహసీల్దార్ జె నరేందర్ హుజురాబాద్‌కు డిప్యుటేషన్ పద్ధతిన నియమించినట్లు తెలుస్తోంది.హుజురాబాద్‌లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల విషయంలో తహసీల్దార్ కనుకయ్యపై అధికార పార్టీ నేతలు ఫిర్యాదు చేయడంతోనే ఈ డిప్యుటేషన్ జరిగినట్లు ప్రచారం జరిగింది. ప్రస్తుతం బదిలీలు లేకపోవడంతో..ఎవరూ ఊహించనివిధంగా బదిలీ ఉత్తర్వులు వెలువడ్డాయి.కాగా తహసీల్దార్ల బదిలీ రాజకీయ,అధికారవర్గాల్లో చర్చనీయాంశం అయింది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 21 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కుందారపు రాజ్‌కుమార్ కుటుంబాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శుక్రవారం రాత్రి పరామర్శించారు.ఇటీవలే రాజ్ కుమార్ మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎంపీ వంశీకృష్ణ రాజ్ కుమార్ ఇంటికి వచ్చి రాజ్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం రాజ్ కుమార్ తండ్రి సారయ్యను ఓదార్చి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.రాజ్ కుమార్‌కు ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.అనంతరం రాజ్ కుమార్ తండ్రి సారయ్యకు ఆర్థిక సహాయాన్ని ఎంపీ వంశీకృష్ణ అందజేశారు.ఆయన వెంట మాదాసు విజయ్,అఖిల్,మహేష్,సలావుద్దీన్,అంజద్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి డిసిపిగా భూక్య రాంరెడ్డి బాధ్యతలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 21 :** ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండలంలోని గర్జనపల్లి గ్రామానికి చెందిన భూక్యరాంరెడ్డి పెద్దపల్లి డీసీపీగా నేడు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన చిన్ననాటి మిత్రులు మీసం రాజం, బండారి బాల్ రెడ్డి,బొమ్మ కంటి శ్రీను గుప్తా కలిసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఈ స్థాయికి రావడం గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా రాంరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకే గదిలో 5 తరగతులు నిర్వహించడం బాధాకరం

**మొదటి పేజీ తరువాయి...**దుస్థితి ఏర్పడిందని, గత ప్రభుత్వాలు విద్యవ్యవస్థను పట్టించుకోలేన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా, వైద్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. పాశిగామా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేస్తానని, పాఠశాల అభివృద్ధికి ఎంపి లాడ్స్ నుండి నిధులు మంజూరు చేసి అదనపు తరగతి గదులు, త్రాగునీరు, టాయిలెట్స్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువతే దేశ భవిష్యత్తు అని, మంచి విద్యను అందిస్తే దేశ భవిష్యత్తు బాగుంటుందని, విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకరావాల్సి అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బొప్పు తిరుపతి, మెరుగు మురళి గౌడ్, నాయకులు గోపతి నరేష్, గుండాటి సందీప్ రెడ్డి, జాడి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఈటల ఇలాఖాలో "బండి" మాటల వెనుక అంతర్యం అదేనా?



**మొదటి పేజీ తరువాయి...**వాదన పార్టీలో ఇంటా బయట ఉంది కూడా ఉంది. కులాల పేరుతో మతాల పేరుతో తాను రాజకీయం చేసే వ్యక్తిని కాదని ఇప్పటికే ఈటెల ప్రకటించారు. కానీ బండి సంజయ్ ఇందుకు విరుద్ధంగా హిందుత్వ, నక్సల్ వ్యతిరేక వ్యూహంతో ముందుకు పోతున్నారు. ఇందులో అధిష్టానం మద్దతు ఎవరికి ఉంటుంది? అనే చర్చ కార్యకర్తల్లో ఒకవైపు జరుగు తుండగా.. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఒకవైపు కేంద్ర మంత్రిగా బండి సంజయ్, మరోవైపు ఎంపీగా ఈటెల పర్యటనలు హుజురా బాద్ నియోజకవర్గం లో రాజకీయ వర్గాలకు రక్తి కట్టిస్తున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటించిన మరుసటి రోజు ఎంపీ ఈటల కూడా హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించడం,పోతిరెడ్డి పేటలో ఇటీవల మృతి చెందిన సొల్లేటి కిషన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడం, ఆయన కుమారులు వివేక్ రెడ్డి, అభిషేక్ రెడ్డిలను ఓదార్చడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పోషణ, ఆరోగ్యంపై "శుక్రవారం సభ"లో అవగాహన

**మొదటి పేజీ తరువాయి...**

కచ్చితంగా హాజరు కావాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు.నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత పరీక్షలు చేయించుకున్న అనేకమందిలో రోగ నిర్ధారణ ముందుగా గుర్తించారని, తద్వారా ఉచిత వైద్య సేవలు పొంది కోలుకున్నారని తెలిపారు.అంగన్వాడి చిన్నారులు కథలు, పాటలు చెప్పి ఆకట్టుకున్నారు. గర్భిణీలు, బాలింతలు సభలో తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పరారీలో ఉన్న రౌడీ షీటర్ అరెస్ట్

**- రెండు కేసుల్లో నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు**

**- నకిలీ పత్రాలతో భూ కబ్జా యత్నం, చీటింగ్ కేసుల్లో ప్రమేయం**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 21 :** పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉంటూ, పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న రౌడీ షీటర్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి వెల్లడించారు.

**వివరాలు:**

నిందితుడు తిరుపతి నితిన్ వర్ధన్ (తండ్రి: విష్ణువర్ధన్) కరీంనగర్ వాసి. ఇతనిపై గతంలో కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. నిందితుడి నేర చరిత్ర దృష్ట్యా ఇతనిపై రౌడీ షీట్ కూడా ఓపెన్ చేయబడింది.

**తాజా కేసులు:**

2024 సంవత్సరంలో నిందితుడిపై రెండు వేర్వేరు కేసులు నమోదయ్యాయి.భూ కబ్జా మరియు బెదిరింపులు: తీగులగుట్టపల్లి లోని కార్తికేయ నగర్ లో ఫిర్యాదుదారుడైన పంబాల శ్రీనివాస్ కు చెందిన భూమిని కబ్జా చేయడానికి నిందితుడు ప్రయత్నించాడు. తప్పుడు 'లీగల్ హెయిర్ సర్టిఫికెట్' సృష్టించి, భూమిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో లేదా డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో యజమానిని భయభ్రాంతులకు గురిచేశాడు. ఈ ఘటనపై నిందితుడితో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదైంది.

**మోసం :** మరో ఘటనలో, భూమి రిజిస్ట్రేషన్ చేస్తానని నమ్మబలికి ఒక వ్యక్తి వద్ద డబ్బులు తీసుకొని, రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేసినట్లుగా కూడా ఇతనిపై కేసు నమోదైంది.

ఈ రెండు కేసుల్లో పోలీసులకు దొరకకుండా నిందితుడు వివిధ ప్రాంతాల్లో తలదాచుకుంటూ తిరుగుతున్నాడు. కరీంనగర్ రూరల్ పోలీసులు పక్కా సమాచారంతో, ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడు నితిన్ వర్ధన్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితుడిని ఈరోజు కోర్టులో హాజరుపరచడం జరిగింది.

# కొనుగోలు కేంద్రాల్లో లారీలు అందుబాటులో ఉండాలి

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**-తంగళ్ళపల్లి మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో పరిశీలన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 21 :** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలించేందుకు అవసరమైన లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.తంగళ్ళపల్లి మండలంలోని తాడూర్, పాపయ్యపల్లి, ఓబులాపూర్, సారంపల్లి, రాళ్లపేట, కస్బేకట్కూర్, చీర్లవంచ గ్రామాల్లో ఏర్పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో శుక్రవారం పరిశీలించారు.ముందుగా ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ధాన్యం తేమ శాతం, కొనుగోళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయా లని సూచించారు. కనీస వసతులు కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహ కులను ఆదేశించారు. ధాన్యం తరలించేందుకు కేంద్రాలకు లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.పరిశీలనలో తహసీల్దార్ జయంత్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# చాటింపు వినాలే..కలివి వనం సినిమాకి పోవాలే

## -గోదుర్ గ్రామంలో దండవేసి సినిమా వెళ్ళలని ప్రచారం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (21) :** చాటింపు వినాలే..కలివి వనం సినిమాకి పోవాలే అని దండోరా వేసి మరి వాడ వాడ ప్రచారం చేస్తున్న ఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో గురువారం జరిగింది. మెట్ పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన సినిమా దర్శకుడు రాజ్ నరేంద్ర దర్శకత్వంలో వచ్చిన కలివి వనం శుక్రవారం 21 రోజున మెట్ పల్లి పటణం లోని లక్ష్మీ తియెటర్ లో వస్తుదని తెలుపుతు రాజ్ నరేంద్ర దర్శకత్వంలో రూపొందించబడిన కలివి వనం సినిమా విడుదల కాబోతున్న సందర్భంగా చిత్రంలో నటించిన గోదూర్ గ్రామం కు చెందిన చెట్ల చంద్రయ్య, జగిత్యాల కు చెందిన దుమ్మని బాల ముకుధం,శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, మాలతి ఉమ్మడి జిల్లాకు చెందిన నటులు ఈ సినిమా లో నందించారని అందరూ తప్పకుండా సినిమాను చూసి విజయవంతం చేయాలని కోరుతూ దండోరా వేశారు.

# అన్ని మతాలను సమానంగా గౌరవించింది కేసిఆర్ ప్రభుత్వం

## -కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (21) :** తెలంగాణ రాష్ట్రం లో గతంలో అన్ని మతాలను సమానంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో నూతన చర్చిని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ప్రారంభం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని,అన్ని మతాలను సమానంగా గౌరవించింది కేసిఆర్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.భిన్న మతాల ఆరాధనా స్థలాల అభివృద్ధికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉందన్నారు.చర్చి ప్రారంభోత్సవం గ్రామానికి శాంతి, ఐకమత్యం తీసుకురావాలని కోరుతూ అక్కడి పాస్టర్లను, సంఘ సభ్యులను అభినందించారు.యువత చదువు–ఉద్యోగాల్లో ముందుకు రావాలని సూచించారు. అనతరం ఎమ్మెల్యే ను ఘణంగ సన్మానించారు. ఈకార్యక్రమంలో పాస్టర్ బాబురావు, బలిపీఠము, గిద్ధియెన్,భీంరెడ్డి, నాయకులు మామిడి సురేష్ రెడ్డి, దోంతుల తుక్కరాం, దోమకొండ చిన్నరాజన్న,ఎలేటి చిన్నరెడ్డి,పిసు తిరుపతి రెడ్డి, బంగారుకాల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులను పరిశీలించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి, కోరుట్లు నవంబర్ 21 :** కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో కొనసాగు తున్న రహదారి బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ శుక్ర వారం ఆర్అండ్బి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.రెండు సంవత్స రాల క్రితం సాంక్షన్ అయిన అనేక రహదారి పనులు ఇంకా పూర్తికాక పోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల కాకపోవడం వల్లే పనులు నిలిచిపోయాయని వెల్లడించిన ఎమ్మెల్యే ప్రతిరోజూ ఈ మార్గాలను వినియో గించే ప్రయాణికులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు ఇబ్రహీంపట్నం మెయిన్ రోడ్ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని పేర్కొంటూ అక్కడ వెంటనే డబుల్ రోడ్ వేయడంతో పాటు డివైడర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఫకీర్ కొండాపూర్ బ్రిడ్జి రెండు సంవత్సరాలుగా పిల్లర్లు వేసిన దశలోనే నిలిచిపోయిందని వర్షాకాలం లో ప్రజలు అటు ఇటు ప్రయాణించలేని తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. బిల్లులు ఇవ్వకుండా 8% కమిషన్ డిమాండ్ చేస్తుండటంతో పనులు ఆగిపోయిన పరిస్థితిని ఖండించిన ఎమ్మెల్యే, బ్రిడ్జి పనులను వెంటనే పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు అవసరమైతే ప్రత్యేక నిధులు సమకూర్చే దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చారుప్రజలకు సురక్షితమైన నాణ్యమైన రహదారులు అందించడమే నా ప్రాధాన్యం భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా దీర్ఘకాలిక రహదారి నిర్మాణంపై దృష్టి పెట్టాలి అని ఎమ్మెల్యే ఆర్ అండ్ బి ఇంజినీర్లను సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, ఈ.ఈ. శ్రీనివాస్ డీఈ సత్యనారాయణ ఏఈ లక్ష్మీకాంత్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఆదరించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 21 :** సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఆదరించాలని తెలంగాణ సినీ నిర్మాతలు భరత్ కుమార్ అంకతి, పుల్లూరి నవీన్లు అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని లక్ష్మీ థియేటర్ లో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామానికి చెందిన దర్శకుడు రాజ్ నరేంద్ర నిర్మతలు, మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ల సారధ్యంలో నిర్మించిన కలివివనం సినిమాను ప్రేక్షకులతో కలిసి వీక్షించి అనంతరం దర్శకుడు రాజ్ నరేంద్ర, నటినటులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు సందేశాత్మక చిత్రాలను ఆదరించి సినిమా థియేటర్లలో సినిమాను వీక్షించాలన్నారు. ఫ్యాక్షన్, హర్రర్, రొమాన్స్ లేకుండా చెట్లు మానవాళికి ఉపయోగపడే రీతిలో క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా కలివి వనం సినిమా లో రూపొందించారని, కుటుంబ సమేతంగా,విద్యార్థులు, యువకులు, అన్నివర్గాల ప్రజలకు కలిని వనం సచ్చుతోదని భరత్ కుమార్, నవీన్ లు సూచించారు. సామాజిక మాధ్యమాలు ఐబమ్, ఓటీటీ, సెల్ పోన్ లలో సినిమాలను వీక్షిస్తే ఆనందంగా ఉండదని, సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఆదరిస్తే మరిన్ని చిత్రాలు తీసేందుకు నిర్మాతలు, దర్శకులు ముందుకు వస్తారన్నారు.ఈ కార్యక్రమం లో సినిమా నటుడు చెట్లపెల్లి చంద్ర శేఖర్ గౌడ్, ఇల్లెందుల శ్రీనివాస్, ముత్యైల గంగాధర్, తాటికోండ రవితేజ, జాజల జగన్ రావు, పియల్ రెడ్డి, నరేష్ గౌడ్, నెరెళ్ళ సుభాష్ గౌడ్, చెట్పల్లి నరేంధర్,స్నేహాలయ యూత్ అధ్యక్షుడు కోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 21 :** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలోఎంపీ యుపిఎస్ పాఠశాలలో హెచ్ఎం గోనె సత్యం,మేఘన ల 14వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు,అంగన్వాడీ టీచర్ స్వరూప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవతా విగ్రహాలు ఊరేగింపు



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 21 :** వీణవంక మండల పరిధిలోని కనపర్తి గ్రామంలో శ్రీ అభయాంజనేయ,నాగదేవత ప్రతిష్టాపన మహోత్సవం భాగంగా శు క్రవారం ఉదయం గణపతి పూజ,యాగశాల ప్రవేశం,దేవతా విగ్రహా లను నృత్యాలచే ఊరేగింపు చేసి సాయంత్రం జలాధివాసములు వేద పండితులు గూడ జగదీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలు మధ్య ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## జగిత్యాల నుండి శబరిమలకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 21 :** నాందేడ్ వయా జగిత్యాల, కరీంనగర్ నుండి శబరిమల వరకు అయ్యప్ప స్వాముల ప్రయాణం కోరకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ. ముకేశ్ ఖన్నా ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులకు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష స్వాములు, భక్తులు సంక్రాంతికి అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తులను దృష్టిలో ఉంచుకొని పెరుగుతున్న స్వాముల రద్దీకి అనుగుణంగా నాందేడ్ నుండి జగిత్యాల వయా కరీంనగర్ మీదుగా శబరిమలకి ప్రత్యేక రైలు సౌకర్యం కల్పిస్తే అయ్యప్ప స్వాములకు దీక్షపరులకు ప్రయాణ ఇబ్బందులు ఉండవని, వరంగల్ సికింద్రాబాద్ లాంటి దూరం స్టేషన్లకు వెళ్లే అవసరం ఉండదని స్వాముల రద్దీ దృష్ట్యా జగిత్యాల నుండి శబరిమలకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, మహేష్, సన్నీ కుమార్, రాజేందర్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేటవాసికి యంగ్ రీసర్చర్ అవార్డు



**చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 21 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగంపేట గ్రామానికి చెందిన డా. ఎనగందుల వెంకట్ యంగ్ రీసర్చర్ అవార్డును అందుకున్నారు. శుక్రవారం గోవాలో నిర్వహించిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కాన్ఫరెన్స్లో భాగంగా నేషనల్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సుహేష్ పాటిల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. రంగంపేట కు చెందిన వెంకట్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి జువాలజీలో పీహెచ్ డి పూర్తి చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ తరపున ఉత్తర తెలంగాణ ప్రాంత కోఆర్డినేటర్ గా సేవలందిస్తున్నారు.

# దర్శకుడు రాజమౌళి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం




**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 21 :** సినీ దర్శకుడు రాజమౌళి హిందూ దేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎసిఎస్ రాజు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాజమౌళి ఒక ప్రముఖ దర్శకుడు సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తి అని, సమాజానికి ఉపయోగపడే విధంగా అతని చర్యలు ఉండాలన్నారు. హిందుత్వం మీద హిందూ దేవతల మీద సినిమాలు తీసి కోట్లు సంపాదిస్తున్నాడని, హిందూ సమాజం బలపడే విధంగా సినిమాలు తీయాలే కానీ హిందూ దేవతలను విమర్శించడం సరికాదన్నారు. గతంలో కూడా రాముని మీద కృష్ణుని మీద వ్యాఖ్యలు చేశాడని, ఇప్పుడు తనకు దేవతల మీద నమ్మకం లేదని, కోట్లాది ప్రజలు విశ్వసించే హనుమంతునిపై వ్యాఖ్యలు చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీయటమేనన్నారు. హిందూ దేవుళ్ళ పై నమ్మకం లేనప్పుడు సినిమాలు తీయడం ఎందుకని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు అరవ లక్ష్మి, సురక్ష సమితి కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు వేములపోచమల్లు, నేములు దేవరాజం, కె ఆర్ కృష్ణ, బొందుకూరి శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, నరేందుల శ్రీనివాస్, రామ్ చంద్రం, సిరిపురం గంగారం, మాజీ కౌన్సిలర్ బందారి మల్లికార్జున్, దుబ్బ రాజం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహా రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 21 :** బాల్య వివాహా రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేష్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ )లో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, నుండి ఉద్యోగులు బాల్య వివాహాలపై పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారన్నారు. బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930, పోక్సో చట్టం గురించి వివరించారు. చిన్న వయస్సులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో




ప్రొటెక్షన్ ఆఫీసర్ బాలల పరిరక్షణ విభాగం సురేష్, జిల్లా కోఆర్డినేటర్ అశ్విని, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి సూర్య ప్రకాష్, పిఆర్ టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, పాఠశాల సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టిని మార్చడానికే... ఫార్ములా -ఈ కేసు తెరపైకి

## -మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 21:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టి మారాల్చి మార్చడానికే... ఫార్ములా -ఈ కేసు తెరపైకి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఫార్ములా-ఈ కార్? కేసులో గవర్నర్? అనుమతి పై బీఆర్ఎస్ మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత స్పందించి మాట్లాడుతూ ఫార్ములా కేసు విచారించడానికి గవర్నర్ ఆమోదించడం అంటే కాంగ్రెస్ బిజెపి ఇద్దరు కలిసి కెసిఆర్ ప్రతిష్టను దిగ జార్చాలని చూస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు మూడు,నాలుగు నెలలకు ఒకసారి,ఎన్నికల ముందు ప్రజన్న దృష్టిని మార్చడానికి మీడియా లో ఫార్ములా-ఈ అంటూ హడావిడి చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటైన స్క్రిప్ట్ అని అన్నారు.ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గొంతును ఏ విధంగానైనా నొక్కాలని కుట్ర పూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఫార్ములా ఈ నిర్వహణలో ఎలాంటి అవినీతి జరగలేదని మీడియాతో చాలాసార్లు కేటీఆర్ చెప్పారని డబ్బులు అత్యంత పారదర్శకంగా ఆన్లైన్లోనే బ్యాంక్ ట్రాన్స్ఫర్ చేశాక అవినీతికి తావు ఎక్కడ ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యత గా భావించి ఆటోమొబైల్ రంగం ఎలక్ట్రిక్ మహనాల తయారీలో తెలంగాణ రాష్ట్రాలను హబ్గా మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ముబిలిటీ వీక్ నిర్వహించిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో హైదరాబాదు లోకి అనేక పెట్టుబడులు వచ్చాయని మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్కు వరుసగా ఐదుసార్లు అవార్డు అందుకున్న ఘనత కేటీఆర్కు దక్కిందని గుర్తు చేశారు. కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతుందని అనడానికి ఫార్ములా ఈ రేస్ కేసు ఒక ఉదాహరణ అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్,మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్,కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపెల్లి రాణి, రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు సాయి కుమార్,సువర్ణ సత్య నారాయణ, రాజేందర్ గౌడ్,లింగం గౌడ్, రాంచంద్రం వినోద్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన నియామకం

**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 21 :** గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తపస్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా బోయిని సురేష్కుమార్,ప్రధాన కార్యదర్శిగా గట్ల కృష్ణారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల



పరిశీలకులు, కందుకూరి గంగారెడ్డి, విద్యాసాగర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు జొన్నల పూర్ణచందర్, మండల కాంప్లెక్స్ కన్వీనర్, కోకన్వీనర్లు, సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపి పరామర్శించి పెద్దపల్లి ఎంపి



**చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 21 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తాటిపర్తి కరుణాకర్ రెడ్డిని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ శుక్రవారం పరామర్శించారు. కరుణాకర్ రెడ్డికి ఇటీవల బోన్ ఫ్యాక్చర్ కాగా హైదరాబాద్ ప్రయివేట్ హస్పిటల్లో ఆపరేషన్ చేసుకుని జగిత్యాలకు వచ్చారు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ శుక్రవారం జగిత్యాలలోని కరుణాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా మందులు వాడి కరుణాకర్ రెడ్డి ఎప్పటిలాగ కోలుకోవాలన్నారు. ఎంపి వెంట బతికేపల్లి మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, శైలందర్ రెడ్డి, డాక్టర్ గురువారెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణహరి, జగిత్యాల టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి, కాడే సూర్యనారాయణ, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, రాజేశం, ఉపేందర్ రెడ్డి, పెయ్యాల రాజిరెడ్డి, తదితరులున్నారు.

# జిల్లాలో 31 మందికి గల్ఫ్ ఎక్స్ గ్రేషియా మంజూరు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 21 :** గల్ఫ్ దేశాలలో మృతి చెందిన 31 మంది జగిత్యాల జిల్లావాసుల వారసులకు రూ.5 లక్షల చొప్పున రూ. ఒక కోటీ 55 లక్షల గల్ఫ్ ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి నిధులు విడుదలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో 31 మార్చి వరకు 50 ముందికి రూ. రెండున్నర కోట్లు, గల్ఫ్ ఎక్స్ గ్రేషియా చెల్లింపు జరిగిందని, రాష్ట్రంలో ఇప్పటివరకు 165 గల్ఫ్ మృతుల కుటుంబాలు లబ్ధి పొందారని మంద భీంరెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.

# కౌన్సిలింగ్తో వృద్ధుల కేసులు పరిష్కారం



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 21 :** తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కోడళ్ళకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లా లోని జగిత్యాల పట్టణం, బీర్పూర్, మల్యాల, పెగడపల్లి, గొల్లపల్లి మండలాలకు చెందిన వివిధ గ్రామాల కొడుకులు, కోడళ్ళను వారి వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదుల పై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా, నిరాదరణ కు గురి చేస్తే వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ రెవిన్యూ డివిజనల్ అధికారి 6 నెలలకు పైగా జైలు శిక్ష వేస్తారని, తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే వాటిని తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని హితభోదలు చేస్తూ హెచ్చరించారు. ధీంతో ఒప్పంద పత్రాలు రాసిచ్చి వెంట తీసుకెళ్లారు. కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, ఇంద్రయ్య, కరుణ,లు పాల్గొన్నారు.

# పాలకవర్గం లేక బల్దియాలో పెచ్చరిల్లిన అవినీతి

**-ప్రత్యేక అధికారిగా కలెక్టర్ ఉన్నా నిధులు పక్కదారి పట్టడం ఏంటి..?**
**-స్వచ్ఛ సర్వేక్షన్ నిధుల గోల్ మాల్ పై విజిలెన్స్ విచారణ జరిపించాలి**
**-మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిల్లపు రమేశ్ డిమాండ్**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, నవంబర్ 21 :** నగరపాలక సంస్థలో పాలకవర్గం లేక, ప్రత్యేక అధికారుల పాలనలోనూ అవినీతి హెచ్చరిల్లిపోతుందని మాజీ డిప్యూటీ మేయర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిల్లపు రమేష్ ఆరోపించారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో రమేష్ ఈ విధంగా పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం ద్వారా విడుదల చేసిన 30 లక్షల నిధులు,బల్దియాకు ప్రత్యేక అధికారినిగా ఉన్నా కలెక్టర్ హయాంలో గోల్మాల్ కావడం ఏమిటని ప్రశ్నించారు.స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం అమలు చేసినప్పటి నుండి, ఇప్పటివరకు వచ్చిన నిధులపై వాటిని ఖర్చు చేసిన అంశాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.స్వచ్ఛ సర్వేక్షన్ వాల్పెయింటింగ్లు వేయకుండా, హోర్డింగ్స్ ఏర్పాటు చేయకుండా, ఎలాంటి ప్రోగ్రామ్స్ చేయకుండా, కొంతమంది బల్దియా అధికారులు, ఉన్నతాధికారులను చేతుల్లో పెట్టుకొని రూ.30 లక్షల అవినీతి బాగోతానికి తెరలేపారని విమర్శించారు.దేశవ్యాప్తంగా పట్టణాలు, నగరాల్లో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులో ఇలాంటి అవినీతి అధికారుల పనితీరుతో కరీంనగర్ ర్యాంక్ పడిపోయిందన్నారు. నగరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పై ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పించక పోయినా, ఈ సంవత్సరం నగరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవం తానికి వాల్పెయింటింగ్స్, హోర్డింగ్స్ ద్వారా ప్రచారం కల్పించినట్లుగా పెద్ద ఎత్తున బిల్లు తీసుకోవడం చూసుకుంటే అవినీతి ఏ మేరకు కార్పొరేషన్ లో పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది ఒక కార్యక్రమాన్ని మినహాయిస్తే ఎన్ని కార్యక్రమాలు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. వాల్పెయింటింగ్, హోర్డింగ్స్ ద్వారా ప్రచారంతో పాటు, కార్యక్రమాల నిర్వహణ పేరిట నగరపాలకసంస్థలో రూ.30 లక్ష లు బిల్లు చేయడం అధికారుల అవినీతికి పరాకాష్టగా మారిందన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ స్పందించి స్వచ్ఛ స్వచ్ఛ సర్వేక్షన్ నిధుల గోల్ మాల్ పై విచారణ అధికారిని నియమించి లోతుగా దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. అవినీతి కి పాల్పడిన అధికారిని గుర్తించి సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

# అక్రిడియేషన్ కార్డు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

**-జిల్లా అడిషనల్ కలెక్టరు కు వినతి పత్రం ఇచ్చిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**
**-జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలి**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ నవంబర్ 21 :** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.వి.రాజుగౌడ్, అంతడపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.టిబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డికి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వ దృష్టికి,ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గత 20ఏళ్ళుగా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వలేదని కేవలం రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం భూమి కేటాయించిందని అది కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే గత 20 ఏళ్లుగా ఏ సొసైటీలో లేని జర్నలిస్టులకు కూడా నివేశన స్థలాలు అందజేయాలని,ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమని ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లు,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించి జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దామర రాజేందర్, కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శి దామెర వెంకటేష్,సంపత్ రెడ్డి,అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మూడు సంవత్సరాలుగా నిద్రపోతున్నారా

# గుడి నిర్మాణం చేసుకోవాలి కదా

**-చిన్న చిన్న గ్రామాల్లో పెద్దపెద్ద గుడులు కడుతున్నారు**
**-హంపి పీఠాధిపతి**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట నవంబర్ 21 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణం చేపడుతున్న సందర్భంగా హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారాణ్య భారతి స్వామిని ఆలయకమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారం ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారికి ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ చార్యులు గోపాలచార్యులు గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద్ శర్మ,రాచర్ల హనుమాన్ల శర్మలు వేదమంత్రాలతో ఆలయ ప్రాంగణంలోకి ఘనస్వాగతం పలికారు, నాలుగు వందల ఏండ్ల సంవత్సరాల నాటి అతి పురాతన ఆలయ పరిసరా లను కలియతిరిగి గ్రామస్తులతో ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు.. మూడు సంవత్సరాలుగా గుడి నిర్మాణం చేసుకోక నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. ఆలయాన్ని తొందరగా నిర్మించుకోవాలని అందుకోసం ధర్మంగా స్వతహాగా నిధులను తలా ఇంత పోగుచేసి నిర్మాణం కోసం ఆలయ కమిటీ ముందుండి పనులను చేపట్టాలని భగవంతుని దయతో పనులను ప్రారంభిస్తే నిధులు సమకూర్తాయి అని సూచించారు. చిన్న చిన్న గ్రామాలలో ఐక్యంగా పెద్ద పెద్ద గుడులు కడుతున్నారన్నారు, గుడి నాలుగు మూలలను సరిచేసి నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ముందుగా గుడిని పూర్తిగా తొలగించి అందులో నవధాన్యాలను పండించి రెండు ఆవు దూడలను పెంచాలని. మూడాలు అయిపోయిన తర్వాత మొదలు పెట్టుకోవాలని సూచించారు. గర్భగుడితో సహా తీసివేసి కొత్తగా గుడినిర్మానాన్ని చేపట్టాలని పాత నిర్మాణ రాయిని వాడుకోవచ్చని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.

## త్రిపుర క్లినిక్ లాబరేటరీ ప్రారంభించిన హంపి పీఠాధిపతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 21 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి బస్టాండులో హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారాణ్య భారతి స్వామి చేతుల మీదుగా శుక్రవారం త్రిపుర క్లినిక్ లాబరేటరీ ని ప్రారంభోత్సవం చేశారు.త్రిపుర క్లినిక్ లాబ రేటరీ ప్రోప్రేటర్ పాతూరి ప్రవీణ్ -సరితలను పీఠాధిపతి ఆశీర్వదించారు.బ్రహ్మశ్రీ రఘురాం శర్మ విద్యాసాగర్ శర్మ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు .ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.సత్యనారాయణ స్వామి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అందే సుభాష్, గుల్లపల్లి నరసింహారెడ్డి, కొండ రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేపూరి రాజేశం గుప్తా , సాహెబ్ , బండారి బాల్ రెడ్డి మర్రి శ్రీనివాస్ రెడ్డి,పందిర్ల సుధాకర్ గౌడ్,గుడ్ల శ్రీనివాస్ , సీనియర్ జర్నలిస్టులు నిమ్మ బాలచందర్ రెడ్డి,బుగ్గ కృష్ణమూర్తిశర్మ,ఆర్ఎంపి వైద్యులు బాబు మియ్యా, హైమద్,పాటి దేవయ్య, నాయకులు పాశం దేవారెడ్డి , నమిలికొండ శ్రీనివాస్,అందె బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీరన్న దేవుని విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం అందజేత



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 21 :** వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలోని కురుమ కులస్తుల కులదైవమైన బీరన్న దేవతామూర్తుల కు విగ్రహ ప్రతిష్టాపన గ్రామానికి చెందిన కర్ర హరిన్ రెడ్డి (ఎన్నారై) 100,116 రూపాయలు విరాళం ను కురువ సంఘ అధ్యక్షులు బుడిగ బీరయ్య, కులస్తుల సమక్షంలో అందించారు. వీరిని కురుమ కులస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు రెడీ..

## ఈనెల 26న గృహప్రవేశం

**-లబ్ధిదారుని ఖాతాలో రూ.4 లక్షలు జమ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 21 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కంకణాల తార కంకణాల నరేష్ దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో గత నాలుగు నెలల క్రితం మొదలుపెట్టి పూర్తి చేశాడు. దీంతో మూడు విడతలుగా వారి అకౌంట్లు రూ.4లక్షలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. తన ఇల్లును పూర్తిచేసుకుని లప్పం, టైల్స్, పిఓపి పూర్తి పనులు చేపట్టి ఈనెల 26న గృహప్రవేశం జరుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ వేంలో కూడా శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు సిరిసిల్ల సాజన్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి కంకణాల నరేష్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాలలో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

**-వార్షిక తనిఖీల్లో భాగంగా తంగాలపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 21 :** శుక్రవారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా తంగాలపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీకిలో భాగంగా స్టేషన్ పరిసరాలను,వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు,స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి,స్టేషన్ భౌగోళిక మ్యాప్ పరిశీలించి క్రైం హాట్స్పాట్స్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా రివ్యూ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసి స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు,నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల న్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది,అధికారులు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని ఆదేశించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో క్రిటికల్, నాన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ పకడ్బందీగా అమలు చేస్తూ శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నెరల నియంత్రణ పై చైతన్య పరచాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ప్రతి రోజు విస్తృతంగా వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు.ఎస్పీ గారి వెంట సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ఎస్.ఐ ఉపేందర్, సిబ్బంది ఉన్నారు.

# కవ్వంపల్లి దినేష్ హత్య కేసు మిస్టరీ ఛేధించిన పోలీసులు

**- ఆరుగురు నిందితుల అరెస్ట్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 21 :** కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండలం, మల్కాపూర్ గ్రామానికి చెందిన కవ్వంపల్లి దినేష్ (40) అనుమానాస్పద హత్య కేసును చొప్పదండి పోలీసులు ఛేధించారు. ఈ హత్య భూ తగాదాలు మరియు వ్యక్తిగత కక్షల నేపథ్యంలో పథకం ప్రకారం జరిగినట్లు,హత్య చేసిన ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

**కేసు వివరాలు:**

మల్కాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు దేవునూరిసతీష్కు,మృతుడు కవ్వంపల్లి దినేష్కు మధ్య భూమి అమ్మ కం విషయంలో కమీషన్ గొడవలు ఉన్నాయి.అలాగే,దినేష్ మరో నింది తుడు దేవునూరి సంతోష్ను,ఒక మహిళతో సన్నిహితంగా ఉంటున్న విషయంపై చంపుతానని పలుమార్లు బెదిరించాడు.దీంతో సంతోష్ తన అన్న దేవునూరి శ్రావణ్కు విషయం చెప్పగా, దినేష్ వలన తమ ఇద్దరికీ ముప్పు ఉందని భావించి,దినేష్ను అంతమొందించాలని నిర్ణయించుకున్నారు.

**హత్య జరిగిన విధానం:**

తేదీ 25-02-2024 నాడు దేవునూరి శ్రావణ్ వాళ్ళ వదిన చని పోవడంతో, అక్కడికి వచ్చిన దినేష్ను మట్టుబెట్టాలని నిందితులు పథకం పన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం నిందితులు కరీంనగర్ నుండి ఒక ఎర్టిగా కారును (AP 09 CT 3007) కిరాయికి తీసుకువచ్చారు.అదే రోజు సాయంత్రం దేవునూరి సతీష్,దినేష్ను మద్యం తాగించడానికి తన యమహా బైక్ (TS 02 FE 7785)పై కరీంనగర్ తీసుకెళ్లాడు.అనంతరం మద్యం సేవించి న తర్వాత ముందస్తు ప్రణాళిక ప్రకారం మల్కాపూర్ కెనాల్ వద్దకు దినేష్ను తీసుకొచ్చి, మిగతా నిందితులతో కలిసి దినేష్ను చితకబాదారు. అక్కడి నుండి కారులో ఎక్కించుకొని జగిత్యాల వైపు వెళ్తూ,నూకపల్లి గ్రామ శివారులో కారును ఆపి,సతీష్ నల్లని తాడుతో దినేష్ మెడకు బిగించి హత్య చేసే ప్రయత్నం చేసాడు. అనంతరం అందరూ కలిసి దినేష్ కాళ్ళు, చేతులు తాళ్లతో కట్టి చొప్పదండి శివారులోని కెనాల్లో పడేశారు.

**ముఖ్య గమనిక:** ఈ కేసులోని ప్రధాన నిందితులైన దేవునూరి సతీష్ మరియు శ్రావణ్లు గతంలో గంగాధర లో ఒక వృద్ధురాలిని హత్య చేసిన కేసులో కూడా నిందితులుగా ఉండి జైలుకు వెళ్లిన చరిత్ర ఉంది.

**అరెస్ట్ వివరాలు:**

విశ్వసనీయ సమాచారం మేరకు చొప్పదండి సి.ఐ మరియు సిబ్బంది మల్కాపూర్ గ్రామంలోని దేవునూరి శ్రావణ్ ఇంటి వద్ద దాడి చేసి, అక్కడ ఉన్న ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. వారి నుండి హత్యకు ఉపయోగించిన కారు మరియు బైక్ను స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల వివరాలు :**

దేవునూరి సతీష్ (30 సం,, మల్కాపూర్) - ప్రధాన నిందితుడు,దేవునూరి శ్రావణ్ (28 సం,, మల్కాపూర్),దేవునూరి రాకేష్ (24 సం,, మల్కాపూర్),కుమ్మరి వికేష్ (26 సం,, మోతె (గ్రామం),జంగ చిన్నారెడ్డి (25 సం,, మల్కాపూర్), దేవునూరి సంతోష్ (28 సం,, మల్కాపూర్ - కుట్రలో భాగస్వామి), నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రిమాండ్కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు రూరల్ ఏసీపీ విజయకుమార్ ఆధ్వర్యంలో ఈ కేసు చేదించుటలో కృషి చేసిన చొప్పదండి ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై లు నరేష్ రెడ్డి (చొప్పదండి), వంశీకృష్ణ,(గంగాధర) రాజు (రామడుగు), సాంబమూర్తి (కొత్తపల్లి) మరియు వారి సిబ్బందిని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా స్థాయి చెకుముఖి పోటీలకు ఎంపిక



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ నవంబర్ 21 :** పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం, జి.డి.నగర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రముఖ పాఠశాల అయిన "యూనివర్సల్ ఐ.ఐ.టి. ఫౌండేషన్ హై స్కూల్" పాఠశాలకు చెందిన విద్వార్థులు అయిన కె.నందిని - 10 వతరగతి,కె. హర్షిణి -9 వతరగతి,డి. మహాలక్ష్మి - 8.వతరగతి."చెకుముఖి సైన్స్ సంబరాలు" మండల స్థాయిలో బసంతనగర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించగా "యూనివర్సత" విదార్థులు మండల స్థాయిలో విజయం సాధించారు.విద్యార్థులను ఎంఈఓ విమల గారు అభినందించి ప్రశంసా పత్రాలను అందచేశారని పాఠశాల కరస్పాండెంట్ మహమద్ ఇస్మాయిల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు.

## పేద పెళ్లికి సుందరం ఫౌండేషన్ చేయూత



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ నవంబర్ 21 :** సుందరం ఫౌండేషన్ ఫౌండర్,మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో పలు పేద కుటుంబాలకు బియ్యంతో పాటు పెళ్లికి కానుక అందజేశారు.కమాన్పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ద్వారకానగర్కు చెందిన రాసభక్తుల సాంబయ్య కూతురు, రమాభారతి వివాహనికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి సహకారంతో 25 కిలోల బియ్యం మరియు వివాహ కానుకగా చీరను ఫౌండేషన్ సభ్యులు అందజేయడం జరిగింది.అలాగే జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బీరన్న నగర్కు చెందిన ముత్యాల సంతోష్, వయసు 35 సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి సహకారంతో 25 కిలోల బియ్యం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, కన్నూరి నగేష్, కుక్క ప్రసాద్, దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, మాధరవేణి రాజబాబు, మట్ట మల్లేష్, కళ్లెపెల్లి నర్సింగం, రేగుల కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుని రిమాండ్

**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 21 :** ధర్మపురి మండలంలోని శాలపల్లి గ్రామంలో గత జూన్ నెలలో భార్యపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు తిరుపతిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ధర్మపురి ఎస్ఐ జి. మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత జూన్ నెలలో శాలపల్లి గ్రామానికి చెందిన మాదురి లత తన భర్త మాదురి తిరుపతిని మద్యం తాగవద్దని మందలించడంతో ఆమెపై తిరుపతి కోపాన్ని పెంచుకొని లత కడుపులో కత్తితో పొడిచి ముంబాయికి పారిపోయాడని, ఇటీవలే తిరుపతి గ్రామానికి తిరిగి రాగా శుక్రవారం తిరుపతిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించామని ఎస్ఐ మహేష్ తెలిపారు.

# నూతన విత్తన బిల్లు 2025 ముసాయిదా మీద చర్చ గోష్టి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 21 :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రైతు వేదిక బ్రాహ్మణపల్లి గ్రామము పెద్ద పల్లి జిల్లాలో నూతన విత్తన బిల్లు, 2025 ముసాయిదా మీద భాగస్వామ్యులందరినీ (శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, విత్తన ధ్రువీకరణ సంస్థ అధికారులు, సీడ్ మెన్ అసోసియేషన్ సభ్యులు, రైతు ఉత్పత్తి దారుల సంఘం ప్రతినిధులు మరియు రైతులు) కలిపి చర్చ గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. బి. శ్రీనివాస్ గారు నూతన విత్తన బిల్లు 2025 ముసాయిదాలో అందరి అభిప్రాయాలు చెప్తూ, భవిష్యత్తులో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించే విధంగా చూడాలని చెప్పారు. తదుపరి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్, శాస్త్రవేత్త, డా. ఎం. రాజేంద్రప్రసాద్, నూతన విత్తన బిల్లు 2025 ముసాయిద గురించి వివరంగా పవర్ పాయింట్ ప్రెజెం టేషన్ ద్వారా వివరించారు. తదుపరి చర్చా గోష్టి ద్వారా కార్యక్రమానికి వచ్చిన అందరూ భాగస్వామ్యుల నుండి అభిప్రాయ సేకరణ తీసుకోని వ్యవసా య పరిశోధన స్థానం, కూనారం, డాక్టర్ సతీష్ చంద్ర, సీనియర్ శాస్త్రవేత్త,సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. బి. శ్రీనివాస్ గారు,వ్యవసాయ సహా సంచాలకులు శ్రీ.శ్రీనాథ్,శ్రీ కాంత రావు, శ్రీమతి అంజని, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్, డా. హరి కృష్ణ.బి.డాక్టర్ ఎం. రాజేంద్ర ప్రసాద్, శాస్త్రవేత్త, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్, వ్యవసాయ పరిశోధన స్థానం, కూనారం,డాక్టర్ సతీష్ చంద్ర, సీనియర్ శాస్త్రవేత్త, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్. ఓ. సంపత్, విత్తన ధ్రువీకరణ సంస్థ , కరీంనగర్ సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ శ్రీ. కిషోర్, మండల వ్యవసాయ అధికారులు, మండల ఉద్యానవన అధికారులు, సీడ్స్ మెన్ అసోసియేషన్ సభ్యులు మరియు రైతు ఉత్పత్తి దారుల సంఘం ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల గారు..అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వండి

**-జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 21 :** హుజూరాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు.మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలసి, నియోజక వర్గ అభివృద్ధి అంశాలపై సమగ్రంగా చర్చించారు.హుజురాబాద్ నియోజక వర్గంలోని అయిదు మండలాల్లో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయడానికి తగిన బడ్జెట్ వెంటనే కేటాయించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు . ఇల్లంతకుంట మండలం లో పూర్తిగా ధ్వంసమైన రాచపల్లి నుండి బూజునూర్ గ్రామం వెళ్లే రోడ్డు, అలాగే నాగంపేట నుండి రాచపల్లి వెళ్లే రోడ్డు, రాచపల్లి బ్రిడ్జ్ కూడా పూర్తి స్థాయి లో ఇటీవల వర్షాలకు కృంగిపోయి శిథిలావస్థకు చేరిందని ఆయన మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ పనులు చేసేందుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.ఇతర ప్రధాన రహదారులు,కాల్వల ప్రాజెక్ట్ నిర్మాణం, శాశ్వత మౌలిక వసతులు హుజురాబాద్ స్కూల్ గ్రౌండ్ అభివృద్ధి వంటి పలు కీలక ప్రాజెక్టులు నిలిచిపోయాయని, వీటి గురించి గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా వివరంగా చెప్పినట్లు గుర్తుచేశారు. హుజురాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం కనీసం రూ. వెయ్యి కోట్ల నిధులను మంజూరు చేసి, అనుమతులు పొందిన పనులు సహా పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తన అభ్యర్థనల పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారని వెంటనే రాచపల్లి నుండి బూజునూర్ గ్రామం వెళ్లే రోడ్డు, నాగంపేట నుండి రాచపల్లి వెళ్లే రోడ్డు, రాచపల్లి బ్రిడ్జ్ కి నిధులు మంజూరు చేస్తామని, హుజురాబాద్ అభివృద్ధికి అవసరమైన నిధులు, సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు కౌశిక్ రెడ్డి వెల్లడించారు.

# బుడిగె జంగాల కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

**-హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె సమ్మయ్య**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 21 :** హుజురాబాద్ పట్టణం లో అభివృద్ధికి దూరంగా ఉన్న బుడిగెజంగాల కాలనీలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు మున్సిపాలిటీ తరపున కృషి చేస్తున్నామని, ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య అన్నారు.శుక్ర వారం అయన కాలనీలో పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసు కున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలించారు.తాను కూడా ఒక నిరుపేద కుటుంబం నుండి వచ్చిన అధికారినని,తనకు కాలనీలో ప్రజలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. రోడ్లు,వీధిదీపాలు,డ్రైనేజీలు నిర్మించేందు కు కృషి చేస్తామని తెలిపారు.ఈ కాలనీ సమస్యలపై ఏ విధంగా ముందుకు వెళ్లాలనే విషయమై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఎవరు కాలనీలో అభివృద్ధి పనుల విషయమై అడిగినా అంచనాలు (ఎస్టిమేషన్లు) వెంటనే ఇవ్వాలని ఏ ఈ ని ఆదేశించినట్లు తెలిపారు. ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధుల నుండి నిధులు అభివృద్ధి పనులకు తీసుకువస్తే..తప్పకుండ సహకరిస్తామని తెలిపారు.పాలకవర్గం లేనందున ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పనిచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల వరదలు వచ్చినప్పటికీ త్వరితగతిన చర్యలు తీసుకున్నామని కమిషనర్ తెలిపారు.



**చిలకవాగు అభివృద్ధికి కృషి**

హుజురాబాద్ పట్టణంలోని రంగ నాయకుల గుట్ట వద్ద శ్మశానవాటిక సమీపంలో నుండి పారుతున్న చిలక వాగును ప్రాంతాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు.ఇది మున్సిపాలిటీ పరిధిలోనే ఉందని,చిలకవాగులో చెత్తను తీసివేస్తామని,బ్యాంక్ (ఒడ్డు) ప్రాంతాన్ని సుందరంగా చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతానికి వచ్చేవారు ఆహ్లాదకరంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

# నిరుపేద విద్యార్థులు సమస్యల పరిష్కారమే ఏఐఎస్ఎఫ్ లక్ష్యం

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్**

**-ఏఐఎస్ఎఫ్‌లో పెద్ద ఎత్తున చేరిన విద్యార్థులు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 21 :**

నాడు దేశ స్వాతంత్రో ద్యమంలో అఖిల భారతీయ విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పాల్గొన్నదని, నేడు విద్యార్థి సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా సమాఖ్య పనిచేస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ అన్నారు.శుక్రవారం హుజూరాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వం నమెదు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఏఐఎస్ఎఫ్‌లో చేరగా వారికి సభ్యత్వం ఇచ్చి ఏఐఎస్ఎఫ్‌లోకి ఆహ్వానించారు.ఈ




సందర్భంగా రామారపు వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, పేద మధ్యతగతి వర్గాల విద్యార్థులు చదువుకోవడం భారంగా మారిందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు.సమస్యల పరిష్కారా నికి విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని అయన పిలుపు నిచ్చారు. ప్రైవేట్ విద్యాసంస్థలు విద్య వ్యాపారం చేస్తున్నాయని, విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకు తూ వారు చేసే దోపిడీకి సహకరిస్తు న్నారని వేలాది రూపాయలు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయం బర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు మూడు సంవత్సరాలని విడుదల చేయక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయంగా మారాయని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు చలికాలం దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్నా భోజనం పెట్టాలని ఆయన డిమాండ్ చేసారు. పెంచిన ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని, ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించ కుండా విద్యార్థుల పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల కార్యదర్శి రాంపల్లి రోహిత్, నాయకులు సంజీవ్,. నిఖిల్, అజయ్, అరవింద్ అజయ్, మౌనిక, అనిల్, గణేష్, సాయి కృష్ణ, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల దృష్ట్యా రౌడీ షీటర్లకు వెల్గటూర్ ఎస్సై కౌన్సిలింగ్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 21 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు రానున్న స్థానిక సంస్థల ఎన్నిక లదృష్ట్యా ఎస్సైఉదయ్ కుమార్ ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అసాంఘిక, చట్ట వ్యతి రేక కార్యక్రమాలు, శాంతి భద్రతలకు భంగం కలి గించే చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు.ఎలాంటి గొడవలు,అక్రమ కార్యకలాపాలు, అనుచిత ప్రవర్తన కనపరిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని,చట్టపరమై న కేసులు నమోదు చేయబడుతాయని రౌడీషీటర్లను హెచ్చరిం చారు.సత్ప్రవర్తనతో సమాజం లో శాంతి భద్రతలను కాపాడేం దుకు సహకరించి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.

## అవసరమైన చోట రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి

**-జిల్లా కలెక్టర్‌కు మాజీ కౌన్సిలర్ జయశ్రీ లేఖ**



**చురకలు విలేకరి,జగిత్యాల, నవంబర్ 21 :** జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కొన్ని కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అత్యవసరమైన చోట రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం లేదని, అవసరమైన చోట రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కు మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ లేఖ రాశారు. తహసీల్ చౌరస్తా నుండి టవర్, టవర్ నుండి గంజ్ చౌరస్తా, రోటరీ క్లబ్ పార్కు ప్రక్క సందులో రోడ్లు, డ్రైనేజీలు చెడిపోయి అధ్వానంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని, వివిధ వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు బాగున్నా మళ్లీ వాటిపైనే రోడ్లు వేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, అత్యవసరమైన వార్డుల్లో వెంటనే రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేలా అధికారులను ఆదేశించాలని కలెక్టర్కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎంపీకి వినతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 21 :** బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మంథని డివిజన్ అధ్యక్షుడు తోట రాజ్ కుమార్‌లు శుక్రవారం రాత్రి వినతి పత్రం అందజేశారు.42% బిసిరిజర్వేషన్ మాట ఇచ్చిన ప్రకారం కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు పరుచుటకు గాను తదానుగునంగా పార్లమెంట్ లో ఇట్టి అంశం పై మాట్లాడి అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో చెప్పిన విధంగా కామారెడ్డి BC డిక్లరేషన్ సభలో 42% స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో అమలుపరుస్తానని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రం తరుపున కేంద్రం పై ఒత్తిడి తీసుకురావడానికి పార్లమెంట్ లో బి సి ల తరుపున మా ప్రతినిధిగా తమరు గళం వినిపించి 42% రిజర్వేషన్ సాధనకు కావాల్సిన చట్టబద్ధత విషయం లో పార్లమెంట్ వేదికగా మాట్లాడాలని 42% రిజర్వేషన్ సాధించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బి సి జాతీయ సంక్షేమ సంఘం తరఫున వినతి పత్రం సమర్పిస్తున్నట్లు వారి పేర్కొన్నారు.

### ఇఎంఆర్ఎస్ జాతీయ క్రీడల ఛాంపియన్స్‌ను

# అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 21 :** జాతీయ ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఇఎంఆర్ఎస్) స్పోర్ట్స్ మీట్ 2025 లో ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సాధించిన తెలంగాణ విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.ఒడిశారాష్ట్రం రూర్కేల లో ఇటీవల జరిగిన నేషనల్ స్పోర్ట్స్ లో అన్ని రాష్ట్రాలకంటే తెలంగాణ విద్యార్థులు రికార్డు స్థాయిలో పతకాలు గెలిచి ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలవడంతో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలోని 23 పాఠశాలల నుంచి 580 విద్యార్థులు పాల్గొనగా,దేశ వ్యాప్తంగా 22రాష్ట్రాల నుంచి 499 ఈఎంఆర్ఎస్ సంస్థలకు చెందిన 5,500మంది విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు.ఈ క్రీడల్లో 22 ఈవెంట్లలో 15 వ్యక్తి గత ఈవెంట్లు,7జట్టు ఈవెంట్లు ఉండగా అన్ని విభాగాల్లో తెలంగాణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మొత్తంగా 230 పతకాలతో 88 బంగారు, 66 వెండి, 76 కాంస్య పతకాలు 714 పాయింట్లు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుని తెలంగాణ కీర్తిని జాతీయ స్థాయిలో చాటారు. వీటిల్లో టీమ్ ఈవెంట్స్,వ్యక్తిగత ఈవెంట్లలోనూ తెలంగాణ విద్యార్థులు సత్తా చాటి అన్ని రాష్ట్రాలకన్నా అగ్రభాగాన నిలిచారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులను ప్రశంసిస్తూ, భవిష్యత్తు లోనూ ఇదే క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రథమ లక్ష్యం : సీపీ గౌష్ ఆలం

**-వాగీశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన**

**-రాజీవ్ రహదారి, రేణికుంట తదితర 'బ్లాక్ స్పాట్'ల పరిశీలన**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 21 :** రోడ్డు ప్రమాద రహిత కరీంనగర్ సాధనే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ రోజు కరీంనగర్ వాగీశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని, రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలు మరియు వాటి నివారణ మార్గాలపై విద్యార్థులకు, సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు.యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు, ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని సీపీ సూచించారు.

**బ్లాక్ స్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన:**

ప్రమాదాల నివారణలో భాగంగా సీపీ ఇటీవల రాజీవ్ రహదారి, రేణికుంట, నుస్తులాపూర్, కొత్తపల్లి మరియు అల్గునూరు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన 'బ్లాక్ స్పాట్' (Black Spots)లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆయా చోట్ల ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, ఎల్.ఎం.డి. ఎస్సై శ్రీకాంత్, గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డి కళాశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.



### యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి

# యువజన ఉత్సవాలు ఎంతో దోహద పడతాయి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 21 :** యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతా యని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు శుక్రవారం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు.యువజన సాంస్కృతిక పోటీలు,వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ ఉంటుందని,దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత తలుచుకుంటే సాధించని ఏమీ లేదని అన్నారు.యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు.యువత సామాజిక సేవను అలవర్చుకొని ముందుకు సాగాలని అన్నారు.సామాజిక సేవలో కృషి చేసిన యువజన స్వచ్ఛంద సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మెమొంటోను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ పొందిన విద్యార్థులకి సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా నలుమూల నుంచి వచ్చిన కళాకారులు తమ కళలను ప్రదర్శించారు.సైన్స్ మేళా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా యువజన, క్రీడ శాఖాధికారి వి.శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జాతీయ యువజన అవార్డు గ్రహీత రెండ్ల కళింగ శేఖర్, రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేనీ శ్రీనివాస్, జిల్లా యువజన అవార్డు గ్రహీత బంధారపు అజయ్ కుమార్, యోగా అసోసియేష్ అధ్యక్షులు సిద్ధారెడ్డి,బాల భవన్ సూపర్ డెంట్ మంజులవాని, గందెకల్పన, కర్రే పావని, యువజన ప్రతినిధులు తోర్తి శ్రీనివాస్, బోనాల సంపత్, రెండ్ల అంజి,గంగిపల్లి సతీష్,కిష్టయ్య, మల్లికా, సుజాత,పలు యువజన మహిళా సంఘాల సభ్యులు,యువతి, యువకులు,విద్యార్థులు,పాల్గొన్నారు. సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

**జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో గెలుపొందిన వారి వివరాలు:**

జానపద నృత్యం గౌతమి గ్రూప్(లంబాడీ డాన్స్), జానపద గేయం:నక్క శివరాం గ్రూప్, కథ రచన:మౌనిక, పెయింటింగ్:పాయల్, ఉపన్యాసం:వైశాలి, కవిత్వం:నళిని, సైన్స్ మేలా:అక్షయ ,అమూల్య.ప్రతిభ కనబరిచిన ఈ కళాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు.



### క్రీడలతో క్రమశిక్షణ,

# పోరాటపటిమ పెంపొందుతాయి



**కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, నవంబర్ 21 :** క్రీడలతో క్రమశిక్షణ, పోరాటపటిమ పెంపొందుతాయని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు.శుక్రవారం మెట్పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో 69వ ఎస్జీఎఫ్ గేమ్స్‌లో భాగంగా ఖోఖో టోర్నమెంట్ను జిల్లా విద్యాధికారి రాము తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు కనీసం ఒక గంట ఏవైనా క్రీడలు ఆడాలని సూచించారు.క్రీడలతో క్రమశిక్షణ, పోరాటపటిమ,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడంతో శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు.క్రీడలు ఇచ్చే శక్తి ధైర్యం,ఆత్మవిశ్వాసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.క్రీడ మైదానాలు,క్రీడా పరికరాలు,శిక్షణా వసతులు మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి,మల్లాపూర్,ఇబ్రహీంపట్నం మండలాల విద్యాధికారులు, నిర్వహకులు,ఉపాధ్యాయులు, కోచ్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.



### అడిగే వారు లేరనే ధీమానా...

# విధులలో అలసత్వమా ?




**చురకలు, విలేఖరి, పెగడపల్లి, నవంబర్ 21 :** జగిత్యాల జిల్లా పెగడ పల్లి మండల కేంద్రంలోని షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో అధికారి (వార్డెన్) అందు బాటులో ఉండడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి.విద్యార్థులకు ఆపద వస్తే ఎవరు చూసుకుంటారనేది దేవుడెరుగు.రాత్రిపూట విద్యార్థులు బిక్కుబిక్కుమంటు గడుపుతున్నారని, వాచ్మెన్,వంట చేసే మనిషి మాత్రమే వసతి గృహంలో అందుబాటులో ఉంటున్నారని,అధికారి(వార్డెన్) అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు వస్తున్నాయి.కొన్ని సందర్భాల లో రోజంతా వార్డెన్ అందుబాటులో ఉండలేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు కూడా అవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పెగడపల్లి మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహంలో అధికారి (వార్డెన్) అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

